Regd. No. H/NL 18

విడి ప్రతి 40 పైసలు

శుక్రవారం 27-9-74

**కౌసా +**

చెంబాదాముందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. శక్తిగా తగ్గిపోయి హాయిగా నుండును. 'ఇసినోఫీలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలము కలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లి రు 4-75

**ఎ. యస్. ఫార్మా**

రాయాజీవీధి - నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 39

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

26-9-74 గురువారం నుండి

రోజూ 3 ఆటలు మ 3 సా. 6-30 రాత్రి 9-30 గంటలకు

**AAP KI KASAM**

**ఆప్ కి కసమ్**

రాజేష్‌ఖన్నా, ముంతాజ్, సంజీవ్‌కుమార్

—నటించిన చిత్రం—

# ఆశాభంగం పొందినవారిలో మొదటివాడు వీరమాచనేని!

## ఇండిపెండెంట్ల కాంగ్రెస్ ప్రవేశం తేలేవరకు మళ్లా కొత్త మంత్రుల ప్రసక్తి వుండకపోవచ్చు!



మళ్లీ నిరీక్షణే!

( మా హైదరాబాదు విలేఖరి )

ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తమంత్రుల పదవీ స్వీకారం అనుకున్నట్లు బుధవారం జరిగిపోయింది. అంతా మామూలు పద్ధతిలోనే జరిగింది.

ఒక్కసారిగా పదిమంది కొత్తమంత్రులను వేసుకున్నా కొందరు నిరాశ చెందక తప్పలేదు. మొట్టమొదట చెప్పుకోవల్సింది తాత్కాలిక కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు వీరమాచనేని వెంకటనారాయణ. ఢిల్లీనుండి ముఖ్యమంత్రి చేసిన కబురు ఆధారంగా ఆయన విమానాశ్రయానికికూడా వెళ్ళారు ఆశగా.

కాని ముఖ్యమంత్రి ఒక లాంఛనాన్ని మాత్రం పూర్తిచేశారు. అది కొత్త మంత్రులను ప్రకటిస్తున్నపుడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తనతో కూడా ఉండాలనే ఆదారంమాత్రమే. ఇటు శాసనసభాపక్షం, అటు కాంగ్రెసు సంస్థ కలిసి పనిచేస్తున్నాయనే భ్రమకల్పించడానికే! ఇప్పుడు పాలకవర్గమే రెండుగుర్రాల స్వారీచేస్తూంది. అయినా ఆదొక లాంఛన ప్రాయమైన చర్య.

సిసలైన ముఖ్యమంత్రి కొత్తమంత్రుల జాబితాను చాలా రహస్యంగా ఉంచారు. అగ్రనాయకులలో ప్రధానికి కాక ఏ ఒకరిద్దరికో మాత్రం తెలుసు. అందుకే చివరివరకు మంత్రులు కావాలనుకొనేవారేగాని, మంత్రులవుతామని చెప్పుకోగలవారు లేకపోయారు. జాబితాలో వున్నవారు చివరికి పేర్లు ప్రకటించే సరికి రాజభవన్‌లో హాజరు

—కొరవ 7 వ పేజీలో







— కొత్త ముఖాలు —

25 తేదీ ప్రమాణ స్వీకారం చేసిన పదిమందిలో మంత్రిత్వాలకు కొత్తవారు పై ముగ్గురు-

పైన:ఎస్. వెంకట్రామిరెడ్డి;మధ్య: అసిఫ్‌పాషా;క్రింద:కె.వి. కేశవులు

నెల్లూరు నగరానికి

వినూత్న శోభను చేకూర్చే, అపూర్వమైన అధునాతన సౌకర్యములతో అందరికి అందుబాటుగా వుండే

బృందావనంలో నిర్మించబడిన

విశ్రాంతికి, ప్రశాంతతకు అనువైన

వసతిగృహము

**విజయశ్రీ**

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి

**గౌరవనీయులు శ్రీ పి. బసిరెడ్డిగారు**

**30—9—74 సోమవారం సా. 6 గంటలకు**

**ప్రారంభోత్సవము గావింతురు.**

రాజ్యసభ సభ్యులు

**శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారు**

అధ్యక్షత వహింతురు

తాము విచ్చేయ ప్రార్థన.

**యరగాటుపల్లి కృష్ణారెడ్డి**

ప్రొప్రయిటర్.

ఆదరవాంఛితులు : వల్లపరెడ్డి సోదరులు — కోట.

నెల్లూరు— స్టోన్‌హౌస్‌పేట

శ్రీ పాండురంగ అన్నదాన సమాజ

ఓటరు మహాశయులకు నా హృదయపూర్వక

**కృతజ్ఞతాభివందనములు**

అయ్యా!

తే 22—9—74 ది ఆదివారం శ్రీ పాండురంగ అన్నదాన సమాజ పాలకవర్గ సభ్యుల ఎన్నికలు జరిగిన సందర్భములో నేనొక అభ్యర్థిగా నిలచినందుకు. నా విజ్ఞప్తిని మన్నించి తమ తమ ఓటును యిచ్చి అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించిన ఓటరు మహాశయులకు, మిత్రులకు, సహాయకులకు, తదితరులకు యిందుమూలకముగా నా కృతజ్ఞతాభివందనములు అందజేయుచున్నాను. మీ అందరి ఆదరాభిమానములు సర్వదా నాకు కలుగజేయవలసినదిగా మరొకసారి వందనములర్పించుచున్నాను.

ఇట్లు

తమ విధేయుడు,

**వోలేటి సూర్యనారాయణ**

మేనేజింగ్ పార్టనర్

రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్

నెల్లూరు-2.

ఇరవైమాసాల్లో కాలచక్రం గిర్రున తిరిగింది!

# రాళ్లవర్షం కురిసిన ఇంటిమీదనే పూలజల్లు!



కాలచక్రం ఎంత కాంకార్ట్ వేగంగాతిరిగి పోతుందో చూడండి! ఇరవై మాసాలక్రితం ఏ ఇంటిమీద రాళ్లవర్షం కురిసిందో, ఆ యింటిమీదనే మొన్న పూలజల్లు పడింది. ఇంకాచెప్పాలంటే ఎవరైతే రాళ్ళురువ్వారో, వాళ్లే రాళ్లురువ్వించేచేతులతోనే పూలహారాలు

> ## ఆనం వెంకటరెడ్డి మంత్రిత్వం— స్మృతులు, సత్యాలు
> .. మా విలేకరుడు ..

పట్టుకొనితయారైవుంటారు. ఆనాడున్నంత సమ్మర్థమే ఈనాడూ వుండింది—ఆ నాడు రాళ్ళు,తిట్లు; ఈనాడు పూలు, ప్రశంసలు! ఆనాడు ఈసడింపులు ఇకఇకలు; ఈ నాడు అభినందనలు, ఆనందాలు! అది 1973 జనవరి 2 తేది ప్రాతఃకాలం; ఇది 1974సెప్టెంబరు 22తేది సాయంసమయం.

మొన్న శ్రీ ఆనం వెంకటరెడ్డి మంత్రి అయినాడనే వార్త ఒ వు ఆ లో ప్రాకిన తర్వాత, ఏ. సి. విగ్రహం- వెంకటరెడ్డి ఇంటిమధ్య వుండిన అనుకవేస్తే [illegible] జనాన్ని చూచినప్పుడు కాలంలో ఎంత మహత్తువుందా, ఎంత వత్తుమందువుందా అనిపించింది. ఆ దృశ్యాన్ని చూచిన ఈ విలేఖరి స్మృతి అప్రయత్నంగా ఇరవై మాసాలు వెనక్కు పోయింది. అతన్ని దుర్మార్గుడన్నారు, నరరూప రాక్షసు డన్నారు, హంతకుడన్నారు, వెంక డన్నారు, బొడిగాడితోటకు పంపిందారు, గాడిదనుచేశారు ... ఇంకేమేమో చేశారు, చిన్న బుచ్చారు; అతని సమైక్యత మంత్రిత్వంకోసమన్నారు, ప్రజాద్రోహి అన్నార, నెల్లూరు నగరంలో అడుగుపెట్ట మను చూదాం అన్నారు. రాజకీయంగా పాతాళానికి పోయారన్నారు; శపిందారు, శపించారు. అతను చలించలేదు; పార్థ వాహంవలె సహించాడు, సాగిపోయాడు. ఆ శాపనార్థాలన్నీ ఏమైపోయాయి? ఆ పురిక్తతంతా ఏమైంది? ఆ అగ్ని పర్వతం ఎటుపోయింది? విచిత్రంగాలేదూ? వెల్లిపడింది, బోర్లపడింది, నష్టపడింది అతనుకాదని రుజువుకావడంలేదూ? మనది విచిత్రమైన ప్రజాస్వామ్యం;అస్వామ్యంలో ఇటువంటి తలక్రిందుల సాదృశ్యాలు సహజంగానే వుంటున్నాయి!

వెంకటరెడ్డిగారు అర్హత సంపాదించు కొని మంత్రి అయ్యారు అని ఒకరన్న మాటలో కొంత నిజం లేకపోలేదు. సమైక్యతావాదానికి నెల్లూరులో బండగా, మొండిగా నిలబడిన వ్యక్తి శ్రీ వెంకటరెడ్డి. ఆయన, ఆయన సహచరులు అనుచరులు లేకుంటే జై ఆంధ్ర జగన్నాథ రథానికి నెల్లూరుకూడా సాగిపోనికి దక్షిణం పెట్టి వుండును. వెంకటరెడ్డిగారిసమైక్యత కేవలం స్వార్థంతో కూడిందని; మంత్రిత్వానికో, మరిదేనికో వుద్దేశించిందని ఆరోపిస్తారు, విమర్శిస్తారు. కేవలం వ్యక్తిగతద్వేషంతో, వర్గద్వేషంతో వేర్పాటువేషాన్ని వేసుకున్నారని స్థానిక జై ఆంధ్రులమీదకూడా అప వాదు వచ్చింది, విమర్శ వచ్చింది. విమర్శలు, వ్యాఖ్యానాలకు కొదువ వుండదు. ఆ సమయంలో వెంకటరెడ్డి ఇల్లు నాటుబాంబులతో ప్రేలిపోతుందేమో ననుకున్నారు. ఆయన ఏ అఘాయిత్యానికి గురికాబోతాడోననుకున్నారు. నెల్లూరులో వుండడం ప్రమాదకరమన్నారు. వీటన్ని టిని ఎదుర్కొని ఆయన నిలబడగలిగా డంటే మంత్రిత్వంకోసమేనని భావించాలా? ప్రాణంకంటే, మంత్రిత్వం ఎవరికైనా తీపు అవుతుందనుకోవాలా? విడుకోటాల మంత్రిత్వం తర్వాత ఆయన వేర్పాటువాది కాలేదనేసంగతి గమనించ లేదా? వెంకటరెడ్డి ధైర్యానికి, దృఢమన స్కతకు ఒక్క చిన్న సంఘటనచూపండి: 2 తేది కాల్పులు జరిగాయి; ఊరూ పురిక్తంగా వుంది; వెంకటరెడ్డి ఒంటరిగా కలెక్టరుబంగళాకుపోయి మాట్లాడివచ్చాడు. ఆంధ్రదేశంలో ఏ సమైక్యతావాది, ఏ కాంగ్రెస్ వాది చేయగలిగాడీపని? మొదటి నుండి చివరివరకు ఏ కాంగ్రెస్‌వాది ప్రజల ఆగ్రహాన్ని అడ్డుకొంటూ, సమైక్యతవైపు నిలబడగలిగాడు? జై ఆంధ్ర జెండా ఇంటి మీద కట్టుకున్నంత మాత్రాన మునిగేమి పోయిందిలే అనుకొనివుంటే, జనం కోరి నట్లు జై ఆంధ్ర నినాదాన్ని పలికివుంటే వెంకటరెడ్డికి జేజేలు చెప్పివుందురు; బ్రహ్మ రథం పట్టివుందురు; నాయకత్వం ఆయనదే అయివుండేది; ఆయన ప్రత్యర్థు లకు స్థానంలేకుండా పోయివుండేది. దానికి ఆయన దిగజారలేదు; అవకాశవాదాన్ని ఆయన చేపట్టలేదు.

వెంకటరెడ్డికి సమర్థింపుగా చేస్తున్న వాదం కాదిది. ఈ సత్యాలు గుర్తించడం జిల్లాల ధర్మమని చెప్పడమే మా అభి ప్రాయం. వెంకటరెడ్డి త్యాగానికి, ధైర్యానికి మంత్రిత్వం పెద్ద పారితోషికంకాదు,

—తరువాత 7 వ పేజీలో


నెల్లూరు స్టోన్‌హవుస్‌పేట

**శ్రీ పాండురంగ అన్నదాన సమాజ ఓటర్లకు**

## కృతజ్ఞతాభివందనములు

22-9-74 తేది ఆదివారం జరిగిన శ్రీ పాండురంగ అన్నదాన సమాజ పాలకవర్గ సభ్యుల ఎన్నికలలో మమ్ము అధిక మెజారిటీతో గెలిపించిన ఓటరు మహాశయులకు మాకు సహకరించిన వ్యాపారస్తులకు మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు ఇందుమూలముగా తెలియజేసుకొనుచున్నాము.

— ఇట్లు —

| | |
|---|---|
| **రాజా మీరయ్య**<br>స్టోన్‌హవుస్‌పేట,<br>(ఫోన్: 285, Res : 261) | **యద్దపల్లి జె. సుబ్రహ్మణ్యం**<br>స్టోన్‌హవుస్‌పేట.<br>(ఫోన్: 419, Res : 173) |
| **పెనల గురుస్వామి**<br>స్టోన్‌హవుస్‌పేట. (ఫోన్: 755) | **మెంటా గోవిందయ్య**<br>స్టోన్‌హవుస్‌పేట.<br>Office: ఫోన్. 575, Res : 875) |
| **సరాబు వెంకటసుబ్బయ్య**<br>స్టోన్‌హవుస్‌పేట. (ఫోన్: 1062) | **సరాబు రామయ్య**<br>స్టోన్‌హవుస్‌పేట. (ఫోన్: 563) |


# జిల్లావార్తలు

### జిల్లా సైన్స్‌ఫేర్- గూడూరుకు మంచిపేరు!

పిదా నెల్లూర్లో మొక్కుతీర్చుకునే జిల్లా సైన్స్‌ఫేర్ ఈసారి. దువల్లనో గూడూరుకు ట్రాన్స్‌ఫర్ అయ్యింది. మార్పుకు తగినట్లు గూడూరీయులు నేర్పుగానేనిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. 13, 14, 15 తేదుల్లో జి. వ. బాలుర హైస్కూల్లో జరిగిన సైన్స్ ఫేర్లో జిల్లాలోని 160 హై స్కూళ్ళలో 70 మాత్రమే పాల్గొన్నా, ప్రదర్శన నిండుగానే వుండింది. వస్తువులైతేనేం, ప్రయోగాలైతేనేం, చార్టులగిర్తులు అయితే నేం- హెచ్చుతక్కువ 2 వేలు ప్రదర్శింప బడ్డాయి; జనాన్ని బాగా ఆకర్షించాయి. చానువాళ్ళగారి, చుట్టుపట్లగ్రామాలనుండి కూడా రోజూ మూడ్డాలుగు వేలమంది తిరు నాళ్లకు వచ్చినట్లు సైన్స్‌ఫేర్ చూచి వెళ్ళారు.


13 తేది సైన్స్‌ఫేర్ కమిటీ అధ్యక్షుడు శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సును ఎస్. వి. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. జె. రెడ్డి ప్రారంభిం చారు. అమెరికా, ఇంగ్లండ్ దేశాల్లో ప్రతి టౌన్లోనూ సైన్స్ మ్యూజియమ్స్ వుంటా యట; వాటిలో కొత్త పరికరాలు, ప్రయో గాలు విద్యార్థులకు చూపిస్తారట. సైన్సు ఫేరుకూడా అట్లా అధునికంగా వుండా లన్నారు డి. జె. రెడ్డి. ఉపాధ్యాయులు కూడా ఆత్మపరిశీలనతో విద్యాబోధ చేయా లని, సులభంగా అర్థమయ్యేట్లు బోధించా లని అన్నారు. బి. ఎస్‌సి. ఫస్టుక్లాసులో పాసై ఎం. ఎస్‌సి. లో చేరడానికివచ్చిన కొందరు విద్యార్థులు థర్మామీటర్నుగురించి వివరంగా చెప్పలేకపోయారట— డి. జె. రెడ్డిగారన్నారు. అవును; ఆలోపం విద్యార్థి దేనా, అధ్యాపకులదికూడానా?

రెండోరోజు శ్రీ సి. వి. కృష్ణయ్య అధ్య క్షతన జరిగిన సదస్సులో శ్రీ కె.ఎం.కె. రెడ్డి—సైన్సుఫేర్లో పెట్టిన మంచి వస్తువులను మ్యూజియంగా ఏర్పాటు చేయాలన్నారు. మంచిసూచన. ఏఏటికాఏడు తనగలితిని చెయ్యకడుక్కొన్నట్లుకాకుండా, ఎన్నిక చేసినవాటితో మ్యూజియంపెట్టి శాశ్వతంగా వుంచేట్లు చేయడం బాగుంటుంది. వి ఆర్. కాలేజి రెక్టరు శ్రీ ఎం. పట్టాభిరామరెడ్డి


—తరువాత 11 వ పేజీలో




KUTTY'S Board wood Flush doors



E. C. I. E Aluminium Products



'COOLITE' Venetian Blinds



E C I E ALUMINIUM STAIR CASE






FEATHERLITE Furniture



'FIXOPAN' PVC Panelling



'PYRAMID' Brand Portland Cement

TIGER MORICE LOCKS


Contact:

# UNITED AGENCIES


16/342/28 Trunk Road, (Beside Simla Hotel), Nellore-3 Phone: 858
66, Peters Road, Thousand Lights, Madras.600006 812519
Rama Rao St. Gandhinagar, Vijayawada-3 74327



FLOWER POTS



VERMICULITE Acoustic Decorative Wall Tiles



HOLLOW BLOCKS

UNIDECOR decorative well plaster

Contact--

# UNIDECOR PRODUCTS

16/342/28, Trunk Road, (Beside Simla Hotel), Nellore-3 Phone: 858
66, Peters Road. Thousand Lights, Madras-6. 812519
Rama Rao Street, Gandhi Nagar, Vijayawada-3. 74327

BEAUTIFY your floor with

## Mosaic Tiles & Terrazo

# UNITED MOSAICS

16/342/28, Trunk Road, (Beside Simla Hotel), Nellore-3 Phone: 858
76, Peters Road, Thousand Lights, Madras-600006 812519
Rama Rao St., Gandhi Nagar, Vijayawada-3 74327

## ఏలూరుపాడు ఉదంతం

# హరిజన వధూవరులు కార్లో ఊరేగడం 'సవర్ణులు' సహించలేకపోయారట!

మనం 1974 లో వున్నామా 24 లో వున్నామా, లేక ఇంకా వెనక్కు వెళ్ళి చరిత్రకందని ఆటవికదశలో బ్రతుకుతున్నామా—అనే సంశయం కల్గించే ఈ దారుణ సన్నివేశం వినండి—

మొన్న 18 తేదీ రాత్రి కందుకూరు తాలూకా ఏలూరుపాడులో హరిచంద్రయ్య అనే హరిజన విద్యాధికుని వివాహం జరిగింది. ఆ అబ్బాయి కావలికాలేజీలో ఎం.ఏ. పాసై, బెంగుళూరు—ఏ. జి. ఆఫీసులో ఆడిటర్‌గా పనిచేస్తున్నాడు. వధువు మద్రాసువాసి—కుమారి మారుతి. పెళ్ళి హరిజనవాడలో జరిగింది. పెళ్లి తర్వాత వధూవరులు ఊళ్ళోని గ్రామదేవత బంగారమ్మకు మొక్కు చెల్లించుకోవడం హరిజనుల్లో అనాదిగావుంటున్న ఆచారం. సాధారణంగా పెళ్ళివారు ఊరేగింపుగా వచ్చి మొక్కు తీర్చుకునేవారు; ఊరేగింపు కాలినడకనే జరిగేది.

కాని చంద్రయ్య విద్యాధికుడు, కాస్త మంచి స్థితిలో వున్నవాడు కావడంవల్ల ఊరేగింపుకు టాక్సీ తెచ్చారు. 19 తేదీ మధ్యాహ్నం 2-30 గంటలకు నూతన దంపతులతో, దాదాపు 50 మంది బంధుమిత్ర పరివారంతో హరిజనవాడ నుండి ఊరేగింపు కదిలింది.

సరిగ్గా ఊరిమధ్యకు ఊరేగింపురాగానే హెచ్చుతక్కువ 40మంది క్షత్రియులు, యాదవులు వగైరాలు రోడ్డుకు అడ్డంవచ్చి అటకాయించారని; ఊరేగింపు ఇదుగుముందుకు కదలడానికి వీలులేదన్నారని; 'మాలోళ్ళు కార్లో ఊరేగడమా? ఎంత చదువుకున్నా అంత మిడిసిపాటా? మీ తాతలు ముత్తాతలు ఎరుగుదురా కార్లుగిర్లు?'—అంటూ తలా ఒక మాటన్నారని; 'అయ్యా-ఇది పబ్లిక్ రోడ్డు; ఎవరి సొంత ఆస్తికాదు. మాకూ హక్కుందిగనుక అడ్డుతొలగండి'—అని హరిజనులు చెప్పారని; 'ఛట్ వీలుకాదు; కారు వెనక్కు తిరగాల్సిందే' అంటూ 'సవర్ణులు' రాళ్ళవర్షం కురిపించారని ఒక ప్రత్యక్షసాక్షి తెలియజేస్తున్నాడు. పెళ్ళికుమారుడికీ, పెళ్ళికూతురికీ స్వల్పగాయాలు తగిలాయంటున్నారు. కొండు పున్నయ్య (40)కు, ఆయన సోదరి మాలకొండమ్మకు తలమీద బలమైన గాయాలై రక్తం బాగా కారిందట. తర్వాత వాళ్ళను కావలి హాస్పిటల్లో చేర్పించడం, పోలీసు రిపోర్టు యివ్వడం జరిగాయనుకోండి. కావలికివార్త రాగానే పోలీసు వెళ్ళింది. ఇంతలో గ్రామ మునసబు రిపోర్టుననుసరించి గుర్తూరు ఎస్. ఐ. ఒంగోలుజిల్లా కలెక్టరు, ఎస్. పి. వగైరాలు వచ్చి పరిశీలించారు. ఊరేగింపును అటకాయించారన్న నేరంమీద వానపాల కృష్ణంరాజు, వేటిళ్ళ పిచ్చిరాజు, గద్దగుంట చినమాలకొండయ్య వగైరా 28 మందిని 21 తేదీ అరెస్టుచేసి, 23 తేదీ

—కొరవ 6-డి పేజీలో

[6-వి పేజీకొరవ]

రమేష్‌చంద్రారెడ్డి ఉన్నత విద్యాభ్యాసానికి 20 తేదీ అమెరికా వెళ్లాడు.

### శ్రీనాథ జయంతి

వర్ధమాన సమాజం వారి శ్రీనాథ జయంతి 5 తేదీ టౌనుహాల్లో జరుగుతుంది. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగురీడర్ డాక్టర్ పాకాలయశోదారెడ్డి సన్మానితురాలు.

### 'దీక్ష-త్రిపార్వతి'

రాష్ట్రపతి బహుమతి పొందిన తమిళ చిత్రం 'దిక్కట్రపార్వతి' 20 తేదీ ఉదయం ప్రోగ్రెసివ్ ఫిలిమ్ అసోసియేషన్‌వారు విజయమహల్లో ప్రదర్శిస్తారు. దర్శకుడు శ్రీ సింగీతం శ్రీనివాసరావును సన్మానిస్తారు.

### కాలువల వెల్లువ

వర్షం చిటుకపొటుకుగావున్నా, ఏరు పుష్కలంగా వచ్చింది. రాకరాక వచ్చేప్పటికి మన పి. డబ్ల్యు. డి. వాళ్ళు కాల్వలకు అడ్డుఅవుతేకుండా నీరు వదిలారు. సర్వేపల్లి కాలువ, కృష్ణాపట్నం కాలువ వగైరా అన్నీ గట్టుపొర్లి ప్రవహించాయి. కొన్ని చోట్ల పంటమీదవున్న దొంగనంబరు, కొత్తగావేసిన మొలగొలుకు జలమయమైనాయి. ఆ విషయాన్ని కనువర్తిపాడు

## వేగూరులో



కోవూరుతాలూకా వేగూరు పశుర ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వెంగళరావుకు సర్పంచ్ నాగారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పెద్దమాలతో స్వాగతం చెప్తున్నారు. మధ్యలో వున్నవారు— అందరు ముఖ్యమంత్రులకు 'గతి'—సెక్యూరిటీ ఆఫీసరు సీతాపతి.

బి.ఎ.విద్యార్థి ఎజ్.వి.రాఘవప్రసాదు వస్తున్నాడు. గొంతువరకు నీళ్ళు వదలేటప్పుడు ముందుగా కాల్వల పరిస్థితి చూడకనిలేదా?

### బి.ఇడి. సీట్లు

మన బి. ఇడి. కాలేజీలో ఒకప్పుడు 200 సీట్లుండేవి. ఎందువల్లనో వందకు కత్తిరించేశారు. విద్యార్థులు సీట్లదొరక్క నానాఇబ్బందులు పడుతుండేవారు. ఇప్పుడు ట్రెయినింగ్‌కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వెంకటస్వామి హైదరాబాదువెళ్ళి, పై అధికార్లను ఒప్పించి మరొక వందసీట్లు అదనంగా తెచ్చారు. స్టాఫునుకూడా ఎక్కువ చేయించుకవచ్చారు. బి. ఇడి. సీట్లకు రద్దీ ఎక్కువగా వుంటున్నరోజుల్లో వెంకటస్వామిగారు చాలామందివనిచేశారు.

మరొకవిశేషం—ఈసారి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో బి. ఇడి. లో రెండు సెకండ్ క్లాసులొస్తే, రెండూ నెల్లూరుకే లభించాయి. శ్రీ ఎం. రత్నం ఎం. ఎస్‌సి., కుమారి మధుశ్రీ ఎం. ఎ.—వీరు ఆవిశిష్టత పొందిన విద్యార్థులు.

### నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు పుట్టి | 1300-00 |
| దొంగనంబర్లు | 1000-00 |
| సజ్జలు | 1750-00 |
| రాగులు | 1540-00 |
| వేరుశనగకాయలు 10 కి. లు. | 24-00 |
| వేరుశనగనూనె 10 కి. | 81-50 |

మొలగొలుకు ధర నిలకడగావుంది. దొంగనంబరు కొనేవాడులేడు. నాసు వంటే పుట్టి రూ. 950-00 కే వుంది. బియ్యం ధరమాత్రం తగ్గలేదు.




25-9-74 తేది బుధవారం నెల్లూరుజిల్లా బస్‌యజమానుల సంఘాధ్యక్షులు శ్రీ కలపటూరు వెంకటరెడ్డి (కె.వి.ఆర్.) ప్రారంభోత్సవం జరుపుతున్నారు

నెల్లూరు ఆటోమొబైల్ ఓనర్లకు అపూర్వ సౌలభ్యం!

# జ్యోతి ఆటోమొబైల్స్

17/309 ట్రంకురోడ్డు (కె.వి.ఆర్. పెడ్డు దగ్గర) నెల్లూరు.

బస్సు, లారీ, ట్రాక్టర్లకు సంబంధించిన స్పేర్‌పార్టులు, బేరింగులు సకలం సరసమైన ధరలకు లభ్యమగును. హోల్‌సేల్‌గాను, రీటైల్‌గాను అమ్మబడును.

సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి,
మేనేజింగ్ పార్టనర్.

అదృష్టవంతులకు అందాల రాచబాట!
అధిక లాభసాటి పొదుపుపథకం!!

# శ్రీ కృష్ణా ఫైనాన్స్ కార్పొరేషన్

[రిజిష్టర్డ్ నెం. 3371] ఫోన్: 532 పిపి.

16/99 అత్తితోట అగ్రహారం

ట్రంకురోడ్డు - నెల్లూరు.

## ప్రథమ డ్రా

**25-10-74**
**విజయదశమి**

శుక్రవారము సాయంత్రము 5-00 గంటలనుండి 6-30 గంటలలోపల

## నెల్లూరు టౌన్‌హాలులో జరుపబడును

పై స్కీములో చేరదలచిన సభ్యులు కార్పొరేషన్ ఆఫీసునందు క్యాష్ చెల్లించి సర్టిఫికేట్లు పొందవలయును.

## సభ్యత్వ రుసుము రూ 250 లు. మాత్రమే

### భాగస్తులు

1. కాటంరెడ్డి చంద్రశేఖరరెడ్డి
   ల్యాండ్ లార్డ్, వడుగుపాడు. ఫోన్ నెం. 46
2. దవనం వెంకటేశ్వర్లు
   ప్యాడీ అండ్ రైస్ మర్చంట్,
   ప్రో: వెంకట సుబ్బాపిని రైస్ మిల్, కోవూరు.
3. రామిరెడ్డి పాండురంగారెడ్డి
   ప్యాడీ అండ్ రైస్ మర్చంట్, వడుగుపాడు.
4. నల్లు వెంకటసుబ్బయ్య B. Sc.
   పార్టనరు నల్లు ఆదిశేషయ్య అండ్ సన్స్
   సాల్ట్ కొటార్సు, కొత్తపట్నం, ప్రకాశంజిల్లా.
5. మెంటా నరశింహారావు
   ప్యాడీ అండ్ రైస్ మర్చంట్,
   కోవూరు, ఫోన్ నెం. 25.
6. పేముంజారి రామచంద్రారెడ్డి
   ప్యాడీ అండ్ రైస్ మర్చంట్ అండ్ ల్యాండ్‌లార్డ్, కోవూరు,
7. శీలంశెట్టి శ్రీరాములు
   ప్యాడీ అండ్ రైస్ మర్చంట్,
   లక్ష్మీపురం, నెల్లూరు-2.
8. పరిదిరెడ్డి రామచంద్రారెడ్డి
   ల్యాండ్ లార్డ్, సర్వేపల్లి, నెల్లూరు తా.
9. కారెంపూడి శ్రీనివాసులురెడ్డి
   పార్టనర్, అశోకా వైన్స్,
   లక్ష్మీపురం, నెల్లూరు-2. ఫోన్: నెం. 532.
10. కొండా రామసుబ్బారెడ్డి
    పార్టనరు, అశోక్ వైన్స్, ముకుందపురం,
    నెల్లూరు-2. ఫోన్ నెం: 532.

Managing Partner : **Konda Rama Subba Reddy**

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P.